# శాల్మలి ద్వీపం

పిల్లలూ ఇప్పుడు సప్తద్వీపాలలో మూడవది అయిన శాల్మలి ద్వీపం గురించి తెలుసుకుందామా?

శాల్మలి ద్వీపానికి సార్వభౌముడు వపుష్మత చక్రవర్తి. ఆయనకి కూడ ఏడుగురు కొడుకులు అని, వారి పేర్లు వరుసగా

- శ్వేత,
- హరిత,
- జీమూత,
- రోహిత,
- వైద్యుత,
- మానస,
- సుప్రభ

అని తెలుస్తోంది.

ఈ ద్వీపంలో రత్నాలు, మణులు రాసులు రాసులుగా దొరుకుతాయి అని చెపుతారు.

శాల్మలి ద్వీపంలో సప్త పర్వతాల శ్రేణులు ముఖ్యమయినవి అని వాటి పేర్లు వరుసగా

- కుముద,
- ఉన్నత,



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- వలాహక,
- ద్రోణ,
- కనక,
- మహిష,
- కుకుద్వత.

అలాగే సప్త నదులు ఈ ద్వీపాన్ని పావనం చేస్తూ ఉంటాయి అట. ఆ నదుల పేర్లు

- యోని,
- తోయ,
- వితృష్ణ,
- చంద్ర,
- శుక్ల,
- విమోచని,
- నివృత్తి.

అసలు ఈ ద్వీపానికి ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసా ? ఆ ద్వీపానికి తలమానిక స్వరూపం పట్టు / పత్తి చెట్టు. అదర్రా పిల్లలూ శాల్మల ద్వీప సంగతులు.

ఈ వివరాలు అన్నీ నాకు ఎలా తెలుసు అని నుకుంటున్నారా ? బోలెడన్ని పుస్తకాలు, పురాణాలు చదివితే తెలిసింది. మీరు కూడ బోలెడన్ని తెలుగు పుస్తకాలు చదవాలని నా కోరిక.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కాబట్టి మీ తలిదండ్రులని మీకు తెలుగు పుస్తకాలు కొనిపెట్టమని అడిగి, పట్టుబట్టి కొనుక్కుని చదువుకోండి. మన పుస్తకాలలో చాలా విజ్ఞానం ఉంది. ఆ జ్ఞాన విజ్ఞానాలే పెద్దయ్యాక మీకు ఉపయోగపడతాయి.

నా కన్నా పెద్దవాళ్ళు ఎవరికయినా ఇక్కడ ఉన్నవి తప్పు అనిపిస్తే, లేదా ఇతర విశేష వివరాలు తెలిస్తే పంపించండి, సంతోషంగా ఆ వివరాలు సరిదిద్ది ఇక్కడ రాసి మన తరువాతి తరాలకి తెలియచేస్తాను.

Keywords: Saalmali dwIpam, SAlmala dweepam, SAlamali dweepam, paTTu, patti ceTTu, yauni, kumuda, tOya, kanaka, mahisha, sapta dwIpamulu, sapta dweepamulu.



PDF created with pdfFactory trial version www.pdffactory.com